APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు — తెలుగు దినపత్రిక

అనంతపురం | గురువారం 10 సెప్టెంబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 73 | ఎడిటర్ : బిరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-

## విజయ్ నాయకత్వంలో కొత్త కూటమి

- సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయన్స్
- రెండో కూటమి సమన్వయ సమావేశంలో నిర్ణయం
- ఈ పేరే తమ కూటమి సిద్ధాంతాలను, అజెండాను తెలియజేస్తోందన్న తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు



## ప్రభుత్వ పథకాల అర్హులను

# ఇట్టే గుర్తించొచ్చు



- ఐఐటీ కాన్పూర్ ఏఐ 'ఫ్యామిలీ స్కోర్'
- ప్రభుత్వ పథకాలకు అర్హులను గుర్తించేందుకు ఏఐ ఆధారిత వ్యవస్థను అభివృద్ధి చేసిన ఐఐటీ కాన్పూర్
- సమయంతో పాటు డబ్బు ఆదా
- ఏపీ ప్రభుత్వంతో ఐఐటీ కాన్పూర్ సహకార ఒప్పందం

**అమరావతి**

ఇప్పటికే ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న డేటాను ఉపయోగించి, సంక్షేమ పథకాలకు అర్హులయ్యే కుటుంబాలను గుర్తించే ఫ్యామిలీ స్కోర్ అనే ఏఐ ఆధారిత వ్యవస్థను ఐఐటీ కాన్పూర్ అభివృద్ధి చేసింది. దీని ద్వారా ఇంటింటికీ సర్వేల అవసరం లేకుండానే ఓ కుటుంబానికి సంబంధించిన సామాజిక ఆర్థికస్థితిని అంచనా వేయడానికి వీలు కలుగుతుంది. తద్వారా తక్కువ ఖర్చుతో పాటు తక్కువ సమయంలోనే అర్హులైన కుటుంబాలను గుర్తించడం సాధ్యమవుతుంది. అంటే ఏ కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అవసరమో 'ఫ్యామిలీ స్కోర్' ద్వారా తెలుసుకోవచ్చు. ఈ మేరకు ఐఐటీ కాన్పూర్, ఏపీ ప్రభుత్వం మధ్య ఓ సహకార ఒప్పందం జరిగింది. ఇందులో భాగంగా కుటుంబాల సామాజిక ఆర్థికస్థితిని ఏఐ అంచనా వేయగలదా? లేదంటే సాధారణంగా చేపట్టే ఇంటింటి సర్వేలను భర్తీ చేయగలదా? అనే అంశాన్ని ప్రయోగాత్మకంగా తొలి దశలో పరిశీలించారు. ఈ క్రమంలోనే ఇంటింటి సర్వేల కంటే ఐఐటీ కాన్పూర్ అభివృద్ధి చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడల్ వ్యవస్థ - మిగతా3లో

## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు రవాణా

# సౌకర్యాలేంటి?



- అఫిడవిట్ వేయాలని హైకోర్టు ఆదేశం
- అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి రవాణా సదుపాయాలపై న్యాయస్థానం ఆరా
- అన్ని అంశాల గురించి వివరాలు సమర్పించాలని ఆదేశాలు
- సమగ్ర వివరాలు కోరిన హైకోర్టు

**అమరావతి**

విజయనగరం జిల్లా భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి రవాణా సదుపాయాలపై హైకోర్టు స్పందించింది. విశాఖపట్నం నగరం నుంచి ఈ కొత్త విమానాశ్రయానికి ప్రజా రవాణా (కనెక్టివిటీ) సరిగ్గా లేకపోవడం వల్ల ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన కోర్టు, పూర్తి వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందులో భాగంగా విమానాశ్రయం చేరుకునేందుకు - మిగతా3లో



## భారత్, రష్యా రక్షణ ఒప్పందం

- ఈ సారి ఆ మూడింటిపైనే మెయిన్ ఫోకస్?!
- ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్
- ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ సుఖోయ్-57 సాంకేతిక బదిలీ
- అత్యంత శక్తివంతమైన బ్రహ్మోస్ క్షిపణి అప్‌గ్రేడేషన్
- ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించే మూడు ప్రధాన అంశాలు



## విమర్శలను న్యాయవ్యవస్థ వ్యతిరేకించదు

- సమాచారం లేని వాదనలను వ్యతిరేకిస్తుంది: సుప్రీంకోర్టు
- ఎన్‌సీఈఆర్‌టీపై కీలక వ్యాఖ్యలు చేసిన దేశ అత్యున్నత న్యాయస్థానం
- విమర్శలను న్యాయవ్యవస్థ వ్యతిరేకించదని వెల్లడి
- అయితే వాటిని సరైన వేదిక ద్వారా నిష్పక్షపాతంగా వ్యక్తం చేయాలని సూచన

# భూముల భద్రతే లక్ష్యం

- వచ్చే మార్చి నాటికి సమస్యలన్నీ పరిష్కరిస్తాం: సీఎం చంద్రబాబు
- గొడ్డలి పార్టీ అధ్యక్షుడి అరాచకాలు..
- తండ్రి భరించలేకపోయారు
- ప్రతీకారం తీర్చుకునేందుకు నిమిషం చాలు... కానీ సహనంతో వ్యవహరిస్తా
- నన్ను ఇబ్బంది పెట్టినట్టే... పవన్ కళ్యాణ్‌నూ వేధించారు
- పి.గన్నవరం సభలో సీఎం చంద్రబాబు



**పి.గన్నవరం**

రాజకీయ కక్షలకు తాను ఎన్నడూ ప్రాధాన్యం ఇవ్వనని... ప్రజల కోసం... రాష్ట్రాభివద్ధి కోసం సహనంతో.. ఓపిగ్గా ఉండడం తనకు అలవాటని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. విలువలతో కూడిన రాజకీయం, పేద ప్రజలకు మెరుగైన జీవితం, తెలుగుజాతి అభివద్ధి కోసం తాను నిరంతరం ఆలోచిస్తానని స్పష్టం చేశారు. మీ భూమి--మీ హక్కు కార్యక్రమంలో భాగంగా బుధవారం కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం పండువారిపేటలో నిర్వహించిన సభలో ప్రసంగించారు. దీంట్లో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి అచ్చెన్నాయుడు కొన్ని కీలకాంశాలను ప్రస్తావించారు. - మిగతా3లో



## స్థానిక ఎన్నికల్లో గట్టిగా నిలబడాలి

- దౌర్జన్యాలతో పాలకులు ఎప్పటికీ రాజ్యం చేయలేరు
- వైయస్‌ఆర్‌సీపీ జెండా ఎగరాలి
- నాయకులు, కార్యకర్తల సమావేశంలో వైసీపీ అధినేత జగన్
- పర్చూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలకు వైయస్ జగన్

**తాడేపల్లి**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్‌ఆర్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా నిలబడి పోరాడాలని వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వైయస్‌ఆర్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలతో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పర్చూరు నియోజకవర్గ పరిస్థితులు, - మిగతా3లో

## ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీకి రూ.1,473 కోట్ల విరాళాలు

- కాంగ్రెస్ కంటే 7 రెట్లు ఎక్కువ
- ఐదు రాష్ట్రాల ఎన్నికల సమయంలో బీజేపీకి రూ.1,472.8 కోట్ల నిధులు
- కాంగ్రెస్ మొత్తం రూ.207.17 కోట్లు
- ఈసీకి సమర్పించిన ఖర్చుల వివరాల్లో వెల్లడి



# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

## రాయల సీమ



అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా


## సమరానికి సిద్ధం కండి..!!

.....పెనుకొండలో వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం

వెన్నుపోటు పార్టీ వెన్నుపోటు పాలన పై.... గ్రామస్థాయికి తీసుకెళ్లండి.

.....స్థానిక ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి:..... పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఉషశ్రీ చరణ్



### పల్లె పల్లె... "కమలం" లా

# వికసించాలి..!!





....బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం.

.....బీసీలు బలహీన వర్గాలు కాదు.. ఆత్మగౌరవంలో ఎక్కడా తలవంచరు.

......బీసీ ప్రధానిగా దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపింది ప్రధాని నరేంద్ర మోదీనే.

......ప్రజల ఆశీర్వాదంతో ధర్మవరం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నాం

.....సంక్షేమ ఫలాలు అర్హులందరికీ చేరేలా బీజేపీ కార్యకర్తలు పనిచేయాలి.






# గిరిజనులకు సంక్షేమ ఫలాలు సక్రమంగా అందించాలి




అన్ని శాఖల పరిధిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా పాటించాలి.. నిర్లక్ష్యం ఉంటే చర్యలు తీసుకుంటాం

....ఎస్టీలు సమస్యలను కమీషన్ దృష్టికి తీసుకురావాలి.. వాటి పరిష్కారానికి కృషి చేస్తాం..లి

..ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమీషన్ ఛైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి..లి

...ఎస్టీల సమస్యల పరిష్కారానికి ఎస్టీ కమీషన్ 24 గంటలు పనిచేస్తుంది..లి

...ఎస్టీ కమీషన్ సభ్యులు పి.వెంకటప్ప..

**అనంతపురం, సెప్టెంబర్ 09 : తెలుగు స్వరం.**

గిరిజనులకు సంక్షేమ ఫలాలు సక్రమంగా అందించాలని, అన్ని శాఖల పరిధిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా పాటించాలని, ఇందులో నిర్లక్ష్యం ఉంటే చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ ఛైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో బుధవారం జిల్లా స్థాయి అధికారులు, ఆర్డీఓలు, డిఎస్పీలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, సభ్యులు పి.వెంకటప్ప, కె.మల్లేశ్వరరావులతో కలిసి ఎస్టీ కమీషన్ ఛైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీ కమీషన్ ఛైర్మన్ మాట్లాడుతూ ఈరోజు పామిడి మండలంలో పర్యటించి గిరిజనుల -


మిగతా3లో




## ఆ చీకటి రోజును...

# తెలుగు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు..!!

....అందుకే జగన్ రెడ్డిని 11కి పరిమితం చేశారు

....నిజం గెలిచింది కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత

....చంద్రబాబు అరెస్టుకు 3ఏళ్లయిన సందర్భంగా దీపాలు వెలిగించిన సునీత

....ఆ రోజు పోరాటాల్ని మరోసారి గుర్తు చేసిన ఎమ్మెల్యే సునీత

**అనంతపురం సెప్టెంబర్ 9 తెలుగు స్వరం.**



2023 సెప్టెంబర్ 09వ తేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. స్కిల్ కేసులో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసి మూడేళ్లైన సందర్భంగా స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సునీత కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించారు. ఆ రోజు జరిగిన సంఘటనలను ఆమె గుర్తు చేసుకున్నారు. సరిగ్గా ఎన్నికల ముందు ఎలాగో ఇక గెలవలేమన్న ఉద్దేశ్యంతో అప్పటి సైకో సీఎం జగన్ రెడ్డి చంద్రబాబును అత్యంత దుర్మార్గంగా అరెస్ట్ చేయించారన్నారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన 73 ఏళ్ల సీనియర్ నాయకుడిని ఎలాంటి ప్రాథమిక ఆధారాలు, కనీస నోటీసులు లేకుండా అరెస్ట్ చేశారన్నారు. దీనిపై ప్రతి తెలుగు వాడి గుండె గాయపడిందన్నారు. పెద్దాయన అరెస్ట్ తో కొందరు గుండె ఆగి చనిపోయారన్నారు. అనంతపురం జిల్లాలో మరీ ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుంచి ప్రజలు కదిలి వచ్చి నిరసన కార్యక్రమాలు చేశారన్నారు. 53రోజుల పాటు అలుపెరగకుండా దీక్షలు, నిరసనలు చేశారన్నారు. అప్పట్లో పోలీసులు మహిళలని కూడా చూడకుండా తీవ్రంగా అమానించారని గుర్తు చేశారు. మహిళలపై కూడా కేసులు పెట్టిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. చివరకు నిజం గెలిచిందని.. ఆయన తప్పు చేయలేదని అప్పట్లో కోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు. ఆ తర్వాత కేసు కూడా కొట్టివేశారన్నారు. ఒక అబద్ధాన్ని నిజం చేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబును అరెస్ట్ చేయించారని ఆ ఫలితాన్ని జగన్ అనుభవించాడని.. ఆయన్ని 11స్థానాలకు ప్రజలు పరిమితం చేశారన్నారు. భవిష్యత్ లో కూడా ఆ పార్టీ కోలుకునే పరిస్థితిలో లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు యావత్ రాష్ట్ర ప్రజలు మొత్తం అండగా ఉన్నారని.. ఆయన చేసిన సేవకు ఎప్పటికీ రుణపడి ఉంటారని ఎమ్మెల్యే సునీత అన్నారు.



# భూముల భద్రతే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

మూడేళ్ల క్రితం సీఎం చంద్రబాబును నాటి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిందని... ఆ అక్రమ అరెస్ట్ జరిగి సెప్టెంబర్ 9కి సరిగ్గా మూడేళ్లు అయిందంటూ నాటి సంగతులను ఆవేదనతో ప్రస్తావించారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా నాడు జరిగిన అంశాలను బహిరంగ సభలో గుర్తు చేసుకున్నారు. నంద్యాలలో సాగునీటి ప్రాజెక్టుల పరిశీలన సమయంలో మూడేళ్ల క్రితం సెప్టెంబరు 9న అర్ధరాత్రి వచ్చి తనను అరెస్టు చేస్తామని చెప్పారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఏ తప్పు చేయకపోయినా అర్ధరాత్రి పూట తనను అరెస్టు చేశారని తెలిపారు. తనపై ఉన్న ఆరోపణలు ఏమిటని ప్రశ్నిస్తే.. అరెస్టు చేసిన తర్వాత చెబుతామని చెప్పారని అన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసిన తనను ఉన్నపళంగా అరెస్టు చేసి రాజమహేంద్రవరం జైలుకు తరలించారని పేర్కొన్నారు. తన జీవితంలో ఎన్నడూ ఊహించని ఆ సంఘటన ఓ దుర్మార్గమైన వ్యక్తి ఆలోచనల వల్ల జరిగిందని వ్యాఖ్యానించారు. తాను 48 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, 31 ఏళ్ల క్రితమే తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానని చంద్రబాబు అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని, పేద ప్రజలకు, తెలుగు జాతికి న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నానని తెలిపారు. తనపై అనేకమంది ఆరోపణలు చేశారని, కోర్టులకు వెళ్లారని, అయితే తనపై చేసిన ఆరోపణలను రుజువు చేయలేకపోయారని చెప్పారు. అదే తన నిబద్ధతకు నిదర్శనమన్నారు. రాజకీయాలపై కుటుంబం ఆధారపడకూడదనే ఉద్దేశంతో 36 ఏళ్ల క్రితమే కుటుంబ వ్యాపారాన్ని ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు. తాను ఆర్థిక మంత్రిగా, ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో కుటుంబ వ్యాపారాన్ని తన సతీమణికి అప్పగించానన్నారు. తనకు ధన వ్యామోహం లేదని, తెలుగు జాతి బాగుండాలన్నదే నిరంతరం తన ఆలోచన అని స్పష్టం చేశారు. జైలులో ఉన్న సమయంలో తనకేం జరుగుతుందోనన్న ఆందోళనతో తెలుగు జాతి మొత్తం రోడ్లపైకి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. నేను జైల్లో ఉన్నప్పుడు నాకు సంఘీభావం తెలిపిన వారిని... నా గురించి ఆందోళన చెందిన వారిని జీవితాంతం గుర్తుంచుకుంటానని తెలిపారు. రాజమండ్రి జైల్లో ఉన్న తనను కలిసేందుకు... సంఘీభావం తెలిపేందుకు కొందరు అడ్డుపడినా హైదరాబాద్‌లో టెకీలు సైతం ముందుకు వచ్చి నిరసనలు తెలిపారని సీఎం చంద్రబాబు చెప్పారు. దేశవిదేశాల్లోని తెలుగు వారంతా స్పందించారన్నారు. ఇక నాడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపిన మద్దతును ఎన్నటికీ మరిచిపోలేనన్నారు. తనకు సంఘీభావం తెలిపేందుకు వస్తుంటే ఆయననూ అడ్డుకున్నారని చంద్రబాబు అన్నారు. అయినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా పవన్ కల్యాణ్ తనకు సంఘీభావం తెలిపారని గుర్తుచేశారు. గత పాలకులు పెట్టిన కేసులను కోర్టులు కొట్టేశాయని, ఈడీ వంటి సంస్థలు కూడా ఇందులో ఏమీ లేదని తేల్చాయని ముఖ్యమంత్రి తెలిపారు. గతంలో అచ్చెన్నాయుడు వంటి నేతలను బలవంతంగా అరెస్టు చేసి వేధించారని, పవన్ కల్యాణ్ విశాఖ వెళ్లినప్పుడు ఆయన్ను అక్కడి నుంచి బలవంతంగా వెనక్కి పంపించారని అన్నారు. ఇలాంటి ఘటనలు గత పాలనలో ఎన్నో జరిగాయని సీఎం పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక ప్రతీకారం తీర్చుకోవాలంటే ఒక్క నిమిషం చాలని చంద్రబాబు అన్నారు. కానీ తాను ఆ పని చేయలేదని స్పష్టం చేశారు. తాను సహనంగా... ఓపిగ్గా ఉంటానని వెల్లడించారు. గత పాలకులు అంతగా వేధించినా... ఏం చేయలేకపోతున్నానని చాలా మంది అనుకుంటారని.. కానీ అది తన విధానం కాదన్నారు. జగన్‌ను వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చదువుకోవడానికి అమెరికా పంపిస్తే.. తిరుగుటపాలో వచ్చేశాడని స్వయంగా వైఎస్ చెప్పిన విషయాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన కుమారుడిని ఎప్పుడూ ఏపీకి రానీయలేదని చంద్రబాబు అన్నారు. కొడుకుతో ఇబ్బందులు భరించలేక జగన్‌ను బెంగళూరులోనే ఉంచారని ఆయన తల్లి విజయమ్మ మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు చెప్పుకుని బాధపడ్డారని చంద్రబాబు నాటి సంగతులను గుర్తు చేశారు.




# పల్లె పల్లె... "కమలం" లా వికసించాలి..!!

**ధర్మవరం, సెప్టెంబర్ 09 తెలుగు స్వరం.** ధర్మవరం నియోజకవర్గంలోని గొట్లూరు గ్రామంలో శ్రీ సత్యసాయి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించిన బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. గొట్లూరు గ్రామంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ధర్మవరం ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత, మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తాను అత్యధికంగా సందర్శించిన ఆలయం గొట్లూరు ఆంజనేయస్వామి ఆలయమేనని తెలిపారు. గ్రామస్తుల ఆశీర్వాదంతోనే తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవ చేసే అవకాశం పొందానని పేర్కొన్నారు. గొట్లూరు గ్రామం అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా గ్రామ పెద్దలు, ప్రజలు ఐక్యంగా నిర్ణయాలు తీసుకోవడం అభినందనీయమన్నారు. గ్రామంలో రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ అభివృద్ధి విషయంలో రాజీపడకుండా ముందుకు సాగడం వల్ల గొట్లూరు గ్రామం జాతీయ స్థాయిలో రెండుసార్లు ఉత్తమ గ్రామంగా గుర్తింపు పొంది అవార్డులు సాధించిందని మంత్రి ప్రశంసించారు. బీసీలు బలహీన వర్గాలు కాదని, సామాజికంగా వెనుకబడి ఉండవచ్చుగానీ ఆత్మగౌరవం విషయంలో ఎవరి ముందు తలవంచే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా ఒక బీసీ కుటుంబంలో జన్మించిన నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి, వరుసగా మూడుసార్లు ప్రజల మద్దతు పొందడం బీసీలకు గర్వకారణమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్' స్ఫూర్తితో దేశంలో సమూలమైన మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. పేదలకు ఇళ్లు, ప్రతి ఇంటికి తాగునీరు, వ్యక్తిగత మరుగుదొడ్లు, ముద్రా రుణాలు, గ్రామీణ రహదారులు, జాతీయ రహదారులు, వందే భారత్ రైళ్లు, రైతులకు పీఎం కిసాన్ పెట్టుబడి సాయం వంటి అనేక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్టను ప్రధాని నరేంద్ర మోదీ మరింత పెంచారని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి దేశవ్యాప్తంగా నిర్వహించే సేవా కార్యక్రమాలను ప్రతి బీజేపీ కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, అర్హులైన వారికి పథకాల ప్రయోజనాలు అందుతున్నాయా లేదా పరిశీలించడం, అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవలందిస్తున్న సిబ్బందిని సత్కరించడం, విద్యార్థులతో మమేకమై వారి ఆలోచనలు తెలుసుకోవడం, 'సేవా సేతు' కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17న సాయంత్రం ప్రతి గ్రామంలో 'ఆశీర్వాద దీపం' కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజాసేవను కొనసాగిస్తున్న ప్రధానమంత్రికి ప్రజల ఆశీస్సులు అందించాలని కోరారు. ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి గత రెండు సంవత్సరాల్లో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. జలజీవన్ మిషన్ పనులు, దశాబ్దాలుగా రహదారులు లేని గ్రామాలకు రహదారి సౌకర్యం, ఉపాధి హామీ, వీబీజీ-రామ్‌జీ పనులు, విద్యుత్ సమస్యల పరిష్కారం వంటి కార్యక్రమాలను చేపడుతున్నామని వివరించారు. కదిరి--ముదిగుబ్బ మధ్య సుమారు రూ.650 కోట్లతో హైవే అభివృద్ధి పనులు తీసుకొస్తున్నామని తెలిపారు. ధర్మవరం ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు కల్పించే దిశగా ఆయుర్వేద మెడికల్ కాలేజీ మంజూరు చేయించామని, చేనేత కార్మికుల అభివృద్ధి కోసం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ తీసుకొచ్చామని చెప్పారు. ధర్మవరం ప్రాంతంలో వైద్య సదుపాయాలను బలోపేతం చేస్తున్నామని, ముదిగుబ్బలో ఆస్పత్రి నిర్మాణం, గ్రామాల్లో విలేజ్ హెల్త్ సెంటర్ల ఏర్పాటు, ధర్మవరంలో డయాలసిస్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం వంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ముఖ్యంగా రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే తన విధానమని మంత్రి స్పష్టం చేశారు. ఏ పార్టీకి చెందిన వారైనా అనారోగ్యంతో బాధపడుతూ ప్రభుత్వ సహాయం పొందేందుకు అర్హత కలిగి ఉంటే వారికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలు ఓటు వేసినా, వేయకపోయినా ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరినీ తన కుటుంబ సభ్యులుగా భావించి సేవ చేయడం తన బాధ్యతగా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాల అమలులో వేగం పెరిగిందన్నారు. పెన్షన్లను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచడంతో పాటు, అర్హులైన వారికి ఇంటి వద్దకే పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. 'తల్లికి వందనం', 'దీపం' వంటి పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం కల్పిస్తున్నామని, చేనేత కార్మికులు, మత్స్యకారులు, ఆటో డ్రైవర్లు తదితర వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు ప్రయాణ సౌకర్యం పెరగడంతో పాటు ఆరోగ్య సేవలను సులభంగా పొందే అవకాశం ఏర్పడిందని మంత్రి వివరించారు. గతంలో ఖర్చు భయంతో పెద్ద ఆస్పత్రులకు వెళ్లని మహిళలు, ఇప్పుడు ఉచిత బస్సు సదుపాయంతో మెరుగైన వైద్య సేవలు పొందేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఓపీ, ఐపీ సంఖ్య పెరగడం ప్రజలు వైద్య సేవలను మరింతగా వినియోగించు కుంటున్నారనడానికి నిదర్శనమన్నారు.

ఆయుష్మాన్ భారత్ ద్వారా అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల వరకు వైద్య సహాయం అందుతున్న విషయాన్ని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి, అందించిన ఆశీర్వాదాలకు రుణపడి ఉంటానని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రజల ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మూర్చ రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, ఓబీసీ ఇన్చార్జి కాపు రామచంద్ర రెడ్డి, ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి ఆనంద్, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శిలు చంటి, అశోక్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ యాదవ్, ఓబీసీ జిల్లా ఇన్చార్జి రామాంజనేయులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు హరికృష్ణ, ఓబులేసు, తదితరు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గిరిజనులకు సంక్షేమ ఫలాలు సక్రమంగా అందించాలి

-మొదటిపేజీ తరువాయి

సమస్యలను నేరుగా తెలుసుకున్నామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గిరిజనులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే కోణంలో ఈ సమీక్ష చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజనుల ఉన్నతిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, అందుకే కమీషన్ నేరుగా జిల్లాల్లో పర్యటిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలో గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయా శాఖల పరిధిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ఎస్టీలు, సంఘ నాయకులు నుంచి అర్జులను స్వీకరించారు. అనంతరం ఎస్టీ కమీషన్ ఛైర్మన్, సభ్యులను శాలువా కప్పి సన్మానించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, ఆర్డీఓలు వసంతబాబు, ప్రేమంతకుమార్, శ్రీనివాస్, డిఎస్పిలు, డిటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ నాగరాజునాయుడు, పశు సంవర్ధక శాఖ జెడి ప్రేమ్చంద్, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి అయూబ్ ఖాన్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, సీపీఓ బాలాజీ నాయక్, పిఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, మున్సిపల్ కమిషనర్ లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నిజాయితీకి నిదర్శనం ముఖ్యమంత్రి చంద్రబాబు




**సోమందేపల్లి సెప్టెంబర్ 9** తెలుగు స్వరం: నిజాయితీకి నిదర్శనం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మండల టీడీపీ నాయకులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో నిజం గెలిచిందని కొవ్వొత్తులు వెలిగించారు. ఈ సందర్భంగా హిందూపురం పార్లమెంటు కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ గత మూడేళ్ల క్రితం సెప్టెంబర్ 9 న చంద్రబాబు ను ఆనాడు తప్పుడు కేసులు పెట్టి జైల్లో 53 రోజులను బంధించారని తెలిపారు. ఆనాటి వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులో నిర్బంధించి కోర్టులు ప్రజలే కాకుండా మొత్తం ప్రపంచమే చంద్రబాబు కు అండగా నిలిచిందని చివరికి కడిగిన ముత్యంలా అక్రమ కేసుల నుంచి బయటపడ్డారని తెలిపారు. తన రాజకీయ జీవితంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏనాడూ అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని అటువంటి నేతపై కక్షసాధింపులకు పాల్పడిన వైసీపీకి ప్రజలు రాజకీయ సమాధి కట్టారన్నారు. 2023 ఇదే రోజున ముఖ్యమంత్రి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన ఘటనను గుర్తు చేసుకుంటూ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో టీడీపీ నాయకులు, మహిళలు పాల్గొని సీఎం చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలని నిజమే గెలిచిందంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, నాయకులు సిద్ధలింగప్ప, వడ్డీ సూరి, కిష్టప్ప, సఫీఉల్లా , అనసూయమ్మ, మద్దిలేటి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమరానికి సిద్ధం కండి..!!



**పెనుకొండ సెప్టెంబర్ 09 తెలుగు స్వరం:** పెనుకొండలోని ఎన్ కన్వెన్షన్ హాల్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి వైఎస్సార్‌సీపీ రీజినల్ కో-ఆర్డినేటర్, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీకి కార్యకర్తలే వెన్నెముక, అసలైన బలమని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలకు అండగా నిలుస్తున్న పార్టీ శ్రేణులను అభినందించారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని సూచించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గతంలో ఇచ్చిన హామీలు, ప్రస్తుత పాలన మధ్య ఉన్న వ్యత్యాసాలను ప్రజలకు వివరించాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. "వెన్నుపోటు పార్టీ.. వెన్నుపోటు పాలన" కార్యక్రమాన్ని గ్రామస్థాయి నుంచి విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులకు వైఎస్సార్‌సీపీ ఐడెంటిటీ కార్డులను అందజేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ.. శ్రీ సత్యసాయి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సమావేశంలో రాప్తాడు సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ధర్మవరం సమన్వయకర్త కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, పుట్టపర్తి సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, కదిరి సమన్వయకర్త మక్బూల్, మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప, హిందూపురం సమన్వయకర్త దీపికతో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అర్హులను ఇట్టే గుర్తించొచ్చు

-మొదటిపేజీ తరువాయి

మెరుగైన ఫలితాలను ఇస్తుందని ప్రాథమికంగా వెల్లడైంది. తద్వారా ప్రభుత్వానికి సమయం కూడా ఆదా అవుతుందనే విషయం ప్రాథమికంగా తేలింది. ఈ క్రమంలోనే ఇందుకు సంబంధించిన ఫలితాలను సీఎం చంద్రబాబుతో పాటు ఉన్నతాధికారులకు ఐఐటీ కాన్పూర్ ప్రతినిధులు వివరించారు. ఈ ప్రక్రియలో సుమారు 15 ప్రభుత్వ డేటా సెట్‌లను ఉపయోగించామని వాద్వానీ స్కూల్ ఆఫ్ ఏఐ అండ్ ఇంటెలిజెన్స్ సిస్టమ్స్ డీన్ ప్రొఫెసర్ నితిన్ సక్సేనా తెలిపారు. తద్వారా కుటుంబాల సామాజిక, ఆర్థికస్థితిని అంచనా వేసి, వాటిని నిర్దిష్ట వర్గాలుగా విభజించేలా 'ఫ్యామిలీ స్కోర్' వ్యవస్థ పని చేస్తుందని నితిన్ సక్సేనా వివరించారు.

ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సవాళ్లతో పాటు అర్హులైన కుటుంబాలను గుర్తించడంలో 'ఫ్యామిలీ స్కోర్' సహాయపడుతుందని ఐఐటీ కాన్పూర్ డైరెక్టర్ ప్రొఫెసర్ మనీంద్ర అగర్వాల్ పేర్కొన్నారు. ప్రాథమిక ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయని చెప్పారు. తద్వారా డబ్బు, సమయం ఆదా అవుతుందనే విషయాన్ని ఇవి సూచిస్తున్నాయని తెలిపారు. ఏపీ ప్రభుత్వ సహకారంతో పౌరుల ప్రయోజనం కోసం ఏఐని పారదర్శకంగా, విశ్వసనీయంగా ఎలా ఉపయోగించవచ్చో ఇది నిరూపిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐరావత్ రీసెర్చ్ ఫౌండేషన్ సీఈవో మనీశ్? శ్రీవాస్తవ పాల్గొన్నారు. ఐఐటీ కాన్పూర్ అభివృద్ధి చేసిన ఏఐ ఆధారిత వ్యవస్థను సీఎం చంద్రబాబుతో పాటు ఉన్నతాధికారులు ప్రశంసించారు.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు రవాణా సౌకర్యాలేంటి?

-మొదటిపేజీ తరువాయి

ఎలాంటి రవాణా సౌకర్యాలు కల్పించారు, ఏయే సమయాల్లో బస్సులు తిప్పుతున్నారు, ఎన్ని విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి, ఆయా సమయాలకు తగ్గట్టు రవాణా సౌకర్యం ఉందా తదితర వివరాలను తమ ముందు ఉంచాలని ఆదేశించింది.

### విచారణ వాయిదా వేసిన కోర్టు

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సివిల్, వాణిజ్య కార్యకలాపాలను నిలిపివేస్తూ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి కార్యకలాపాలు నిర్వహించేందుకు వీలు కల్పిస్తూ సివిల్ ఏవియేషన్ మంత్రిత్వశాఖ ఈ ఏడాది జులై 28న జారీచేసిన నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి ఎం. రామారావు, మరో ఇద్దరు హైకోర్టులో పిల్ వేశారు.

### ప్రయాణికుల ఇబ్బందులు

వారి తరఫున న్యాయవాది వి.లక్ష్మీహరీశ్ వాదనలు వినిపిస్తూ భోగాపురం విమానాశ్రయం చేరుకోవడానికి పెద్ద సమస్యగా ఉందన్నారు. విశాఖపట్నం నుంచి భోగాపురం చేరుకోవడానికి సుమారు రెండు గంటల సమయం పడుతుంది అన్నారు. బస్సుల సౌకర్యం లేదన్నారు. ఒకసారిగా విశాఖ విమానాశ్రయం నుంచి కార్యకలాపాలను

## పెనుకొండ వేగంగా ప్రెస్‌క్లబ్ నిర్మాణ పనులు

### టాప్ నిర్మాణ పనులు పూర్తి





**పెనుకొండ సెప్టెంబర్ 09 తెలుగు స్వరం:** పెనుకొండలో ప్రెస్‌క్లబ్ నూతన భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. నిర్మాణ పనుల్లో భాగంగా బుధవారం భవన టాప్ నిర్మాణ పనులను విలేఖరులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. పూజా కార్యక్రమం అనంతరం టాప్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. పెనుకొండలో జర్నలిస్టులకు ప్రత్యేకంగా ఒక ప్రెస్‌క్లబ్ భవనం ఉండాలనే లక్ష్యంతో చేపట్టిన నిర్మాణ పనులు ప్రస్తుతం కీలక దశకు చేరుకున్నాయి. భవన నిర్మాణంలో ఇప్పటికే పలు పనులు పూర్తికాగా, తాజాగా టాప్ నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో ప్రెస్‌క్లబ్ భవనం రూపుదిద్దుకుంటోంది. పనులు అనుకున్న విధంగా వేగంగా కొనసాగుతుండటంతో జర్నలిస్టుల్లో ఉత్సాహం నెలకొంది. ప్రెస్‌క్లబ్ భవనం పూర్తయితే పెనుకొండ నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. విలేకరుల సమావేశాలు, పాత్రికేయ సమావేశాలు, మీడియా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు జర్నలిస్టులు సమావేశమై వృత్తిపరమైన అంశాలపై చర్చించుకునేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. అదేవిధంగా ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ప్రజలకు--ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య వారధిగా వ్యవహరించే పాత్రికేయులకు ప్రెస్‌క్లబ్ ఒక శాశ్వత వేదికగా నిలవనుంది. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధి, పరస్పర సహకారానికి ఈ భవనం కేంద్రంగా మారుతుందని విలేఖరులు పేర్కొన్నారు. టాప్ నిర్మాణ పనులు పూర్తి అయిన సందర్భంగా విలేఖరులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి ఇప్పటివరకు సహకరించిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, దాతలు, అధికారులు, వ్యాపారవేత్తలు, ప్రజలు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవన నిర్మాణం పూర్తయ్యే వరకు ఇదే సహకారం కొనసాగించాలని కోరారు. నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తయ్యి, త్వరలోనే ప్రెస్‌క్లబ్ భవనం జర్నలిస్టుల సేవలకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు.

## విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న టీడీపీ సీనియర్ నాయకుడు వెంకటేశ్వరరావు





**రొద్దం, సెప్టెంబర్ 9 తెలుగు స్వరం:** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలోని రొద్దం మండలం తాడంగిపల్లి గ్రామంలో శ్రీరాములవారి, శ్రీ ముత్యాలమ్మ దేవత విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమానికి మంత్రి సవిత భర్త, టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు హాజరై స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం గ్రామ ప్రజలను కలుసుకుని వారితో ఆత్మీయంగా మాట్లాడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. స్వామివారి, అమ్మవారి దర్శనం కోసం గ్రామస్థులు, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో తాడంగిపల్లిలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు, యువతతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కమ్మలవాండ్లపల్లిలో జనసేన నాయకుడు మృతి

### రూ.33 వేల ఆర్థిక సాయం అందించిన జనసేన నాయకులు



**గోరంట్ల సెప్టెంబర్ 09 తెలుగు స్వరం:** గోరంట్ల మండలం గౌనివారిపల్లి పంచాయతీ పరిధిలోని కమ్మలవాండ్లపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందారు. గత ప్రభుత్వ హయాంలో జనసేన పార్టీ తరపున ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ విషయం తెలుసుకున్న గోరంట్ల మండల జనసేన నాయకులు బుధవారం కమ్మలవాండ్లపల్లి గ్రామానికి చేరుకుని వెంకటేష్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.33 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని, కష్టకాలంలో జనసేన పార్టీ తరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. ఈ ఆర్థిక సహాయంలో గోరంట్ల మండల జనసేన నాయకులతో పాటు పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి కుమార్ కూడా తనవంతు సహకారం అందించారు. పార్టీ కోసం పనిచేసిన వెంకటేష్ కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి సురేష్, ఉమ్మడి అనంతపురం జిల్లా సంయుక్త కార్యదర్శి సి. వెంకటేష్, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యుడు పి. వెంకటేష్, గోరంట్ల మండల అధ్యక్షుడు సంతోష్ కుమార్, వానవోలు సింగిల్ విండో డైరెక్టర్ నాగేష్, నియోజకవర్గ నాయకుడు అనిల్ కుమార్, మండల నాయకులు గాజుల రమేష్, శివ, దేవులచెరువు రమేష్, రాజు, నరేష్, సురేష్, సింగిరెడ్డిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండలో 53 దీపాలతో 'నిజం గెలిచింది' కార్యక్రమం

### కక్ష సాధింపు రాజకీయాలకు ప్రజలే సమాధానం: టీడీపీ కన్వీనర్ శ్రీరాములు



**పెనుకొండ సెప్టెంబర్ 09 తెలుగు స్వరం:** సీఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, ఆయన జైలులో గడిపిన 53 రోజులకు సంఘీభావంగా పెనుకొండ పట్టణంలో టీడీపీ శ్రేణులు 53 దీపాలు వెలిగించి 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి సవితమ్మ సూచనల మేరకు బుధవారం ఓల్డ్ అన్నా క్యాంటీన్ వద్ద దీపాలు వెలిగించి చంద్రబాబుకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ.. 2023 సెప్టెంబర్ 9 ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజని, కక్ష సాధింపు రాజకీయాలతో చంద్రబాబును ఇబ్బందులకు గురిచేసినా చివరకు నిజమే గెలిచిందని అన్నారు. చంద్రబాబు నాయకత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని, ఎన్ని కుట్రలు చేసినా ఆ నమ్మకాన్ని ఎవరూ దెబ్బతీయలేరని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పరిగిలో 'నిజం గెలిచింది' కార్యక్రమం

### న్యాయం ధర్మం ఎప్పికైనా గెలుస్తాయి టీడీపీ నాయకులు





**పరిగి సెప్టెంబర్ 09 తెలుగు స్వరం:** టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, ఆయన జైలులో గడిపిన 53 రోజులకు సంఘీభావంగా పరిగి మండల కేంద్రంలో టీడీపీ శ్రేణులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో 'నిజం గెలిచింది' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ కన్వీనర్ గోవింద్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమప్ప, తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబుపై ఎన్ని కుట్రలు, కక్ష సాధింపు చర్యలు చేపట్టినా చివరకు న్యాయమే గెలిచిందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయకత్వానికి ప్రజల మద్దతు ఎప్పటికీ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో పరిగి మండల కన్వీనర్ ఎస్.ఎన్. గోవింద్‌రెడ్డి, లైవ్‌స్టాక్ డైరెక్టర్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమయ్య, ఫైవ్‌మెన్ కమిటీ సభ్యులు సూర్యనారాయణ, సంజీవరాయప్ప, తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, మండల జనరల్ సెక్రటరీ నాగరాజుతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరి గోరంట్ల సీఐ శేఖర్



**గోరంట్ల సెప్టెంబర్ 09 తెలుగు స్వరం:** మండలంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయదలచిన నిర్వాహకులు ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాలని గోరంట్ల సీఐ శేఖర్ సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రతిని పోలీస్‌స్టేషన్‌లో కూడా సమర్పించాలని కోరారు. వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ సూచించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విగ్రహాల ఏర్పాటు సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదని, ఏర్పాటు చేసిన విగ్రహాలకు ఐదు రోజుల్లోపు నిమజ్జనం పూర్తి చేయాలని సీఐ స్పష్టం చేశారు. ఉత్సవ నిర్వాహకులకు నిబంధనలు, భద్రతా ఏర్పాట్లపై అవగాహన కల్పించేందుకు రేపు సాయంత్రం 5 గంటలకు గోరంట్ల పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విగ్రహాలు ఏర్పాటు చేయనున్న నిర్వాహకులందరూ ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని సీఐ శేఖర్ కోరారు.

## గర్భిణీలకు అన్నదానం



**సోమందేపల్లి సెప్టెంబర్ 9 తెలుగు స్వరం:** మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు అన్నదానం ఏర్పాటు చేశారు. వైద్య పరీక్షల కొరకు వివిధ గ్రామాల నుండి వచ్చిన గర్భిణి మహిళలకు వైద్యాధికారి ఓంకార్ బీపీ షుగర్ థైరాయిడ్ వంటి పరీక్షలు నిర్వహించారు. గర్భిణీలకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ వెంకటేశ్, నాయకులు సిద్ధలింగప్ప, శివశంకర్ యాదవ్, మద్దిలేటి, సఫీఉల్లా, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండ ప్రెస్‌క్లబ్‌కు రూ.50 వేలు అందించిన గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి



**గోరంట్ల సెప్టెంబర్ 09 తెలుగు స్వరం:** పెనుకొండలో నిర్మిస్తున్న ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి పలువురు దాతలు, ప్రజాప్రతినిధులు అందిస్తున్న సహకారం కొనసాగుతోంది. ఇందులో భాగంగా రాష్ట్ర దేవాంగ అభ్యుదయ సంఘం అధ్యక్షురాలు, గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి యువశేఖర్ తనవంతు సహాయంగా రూ.50 వేల నగదు విరాళాన్ని అందజేశారు. బుధవారం గోరంట్లలోని తన నివాసంలో నిమ్మల విద్యాధరణి తన కుమారుడు యువశేఖర్‌తో కలసి ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణం కోసం రూ.50 వేల నగదును విలేఖరులకు అందజేశారు. జర్నలిస్టుల కోసం నిర్మిస్తున్న ప్రెస్‌క్లబ్ భవనానికి తనవంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని విద్యాధరణి తెలిపారు. పెనుకొండ ప్రాంతంలో జర్నలిస్టులకు సొంత భవనం ఉండాలనే ఉద్దేశంతో చేపట్టిన ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకారం అందించడం అభినందనీయమని విలేఖరులు పేర్కొన్నారు. భవన నిర్మాణానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందించిన నిమ్మల విద్యాధరణి యువశేఖర్‌కు ఈ సందర్భంగా పెనుకొండ విలేఖరులు బాబా పక్రుద్దీన్, భాను, మధు, తదితరులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పెనుకొండ నూతన సబ్‌కలెక్టర్‌గా ఫరీన్ జహిద్



**పెనుకొండ సెప్టెంబర్ 09 తెలుగు స్వరం:** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ సబ్‌కలెక్టర్‌గా ఫరీన్ జహిద్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2024 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి ఫరీన్ జహిద్‌ను ప్రొబేషనర్ల పోస్టింగుల్లో భాగంగా పెనుకొండ సబ్‌కలెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఫరీన్ జహిద్ ప్రస్తుతం కృష్ణా జిల్లాలో సహాయ కలెక్టర్‌గా శిక్షణ పొందుతున్నారు. ఇటీవల ఫేజ్-2 శిక్షణను పూర్తి చేసుకున్న ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారులకు ప్రభుత్వం పోస్టింగులు కేటాయించింది. ఇందులో భాగంగా ఫరీన్ జహిద్‌కు పెనుకొండ సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు అప్పగించింది. పెనుకొండ డివిజన్‌లో రెవెన్యూ, భూ సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాల్లో సబ్‌కలెక్టర్ కీలక పాత్ర పోషించనున్నారు. నూతన సబ్‌కలెక్టర్‌గా ఫరీన్ జహిద్ త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

## లీప్ యాప్ భారాన్ని తగ్గించాలి. లేదా సామర్థ్యాన్ని పెంచాలని యూటీఎఫ్ డిమాండ్...



**పుట్టపర్తి డస్క్, 9 తెలుగు స్వరం** లీప్ యాప్ భారాన్ని తగ్గించాలి, లేదంటే సామర్థ్యాన్ని పెంచాలని యూటిఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారంనంబులపులకుంట మండలం గూటి బైలు ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. సభ్యత్వ నమోదులో యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ తాహెర్ వలి, జిల్లా కౌన్సిలర్ లక్ష్మీప్రసాద్, కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ తాహెర్ వలి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పైన లీప్ యాప్ భారాన్ని తగ్గించాలని, లీప్ యాప్ సర్వర్ సామర్థ్యాన్ని పెంచాలని, కొన్ని సందర్భాలలో యాప్ సర్వర్ పనిచేయకపోతే ఉపాధ్యాయులకు హెచ్చరికలు జారీ చేస్తున్నారని ఇది మంచి సంప్రదాయం కాదని సకాలంలో పాఠశాలకు చేరుకున్నఉపాధ్యాయులకు లీప్ యాప్ పనిచేయకపోతే ఏం చేయగలరని వారు తెలిపారు.వెంటనే అధికారులు లీప్ యాప్ సామర్థ్యాన్ని పెంచాలని డిమాండ్చేశారు. నంబులపులకుంట మండలం లోని పలు పాఠశాలలో కొన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

## 19 మంది కిహెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి...



**పుట్టపర్తి డస్క్, 9 తెలుగు స్వరం.** అన్నమయ్య జిల్లాలో పోలీస్ శాఖలో పనిచేస్తున్న19 మంది సివిల్ కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించింది. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పలువురు సిబ్బంది జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్, అదనపు ఎస్పీ ఎం. వెంకటాద్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ ధీరజ్ కును బిల్లి మాట్లాడుతూ పదోన్నతితో పాటు కేసుల ప్రాథమిక దర్యాప్తు అధికారాలు వస్తాయని, సిబ్బందిపై బాధ్యత మరింత పెరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881